रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| सं २ | नई दिल्ली | बुधवार | ५ दिसम्बार, २००७/११ कार्तिक | खण्ड १४ |
|---|---|---|---|---|
| No. 2 | New Delhi | Wednesday | 5 December, 2007/11 Kartika | Vol. 14 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 5 డిశంబర్, 2007/11 కార్తీక | సంపుటము14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 5th December, 2007/11 Kartika, 1929 Sarvajith

The Translations in Telugu of the following namely:-

(1) The Employment Exchanges (Compulsory Notification of Vacancies) Act, 1959 (Act No. 31 of 1959; (2) The Prevention of Seditious Meetings Act, 1911 (Act No. 10 of 1911); (3) The Mussalman Wakf Act, 1923 (Act No. 42 of 1923); (4) The Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1972 (Act No. 18 of 1972); (5) The Authoritative Texts (Central Laws) Act, 1973 (Act No. 50 of 1973); (6) The Government Management of Private Estates Act, 1892 (Act No. 10 of 1892); and (7) The Drugs (Control) Act, 1950 (Act No. 26 of 1950) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 (1959 లోని 31వ చట్టము); (2) దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 (1911 లోని 10వ చట్టము); (3) ముసల్మాను వక్ఫు చట్టము, 1923 (1923 లోని 42వ చట్టము); (4) శాఖాపరమైన పరిశీలనల (సాక్షులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 (1972 లోని 18వ చట్టము); (5) ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము); (6) ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892 (1892 లోని 10వ చట్టము) మరియు (7) ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 (1950 లోని 26వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973

(1973 లోని 50వ చట్టము)

(5 డిసెంబరు, 1973)

## కొన్ని భాషలలో కేంద్ర శాసనాల ప్రాధికార పాఠముల కొరకు నిబంధించుటకైన చట్టము

భారత గణరాజ్యం యొక్క ఇరువది నాల్గవ సంవత్సరంలో పార్లమెంటుచే ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టాన్ని ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, మరియు ప్రారంభము.

(2) ఇది కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నియతం చేయునట్టి తేదీన *అమలులోనికి వచ్చును.

2. (ఏ) ఏదేని కేంద్ర చట్టానికి లేక రాష్ట్రపతి అధిప్రఖ్యానించిన ఏదేని అధ్యాదేశానికి, లేక కొన్ని భాషలలో కేంద్ర శాసనాల ప్రాధికార పాఠములు.

(బి) సంవిధానం క్రింద గాని ఏదేని కేంద్ర చట్టము క్రింద గాని జారీ చేసిన ఏదేని ఉత్తర్వుకు, నియమానికి, వినియమానికి లేక ఉపవిధికి

సంవిధానంలోని ఎనిమిదవ అనుసూచిలో నిర్దిష్టపరిచిన (హిందీ మినహా) ఏదేని భాషలో రాష్ట్రపతి ప్రాధికారం క్రింద రాజపత్రంలో ప్రచురించిన అనువాదాన్ని ఆ భాషలో దాని ప్రాధికార పాఠంగా భావించవలెను.

3. (1) ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నియమాలు చేయవచ్చును. నియమాలు చేయుటకు అధికారము.

(2) ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన ప్రతి నియమాన్ని దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రంగా, పార్లమెంటు అధివేశనములోనున్నప్పుడు మొత్తం ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనం సమక్షంలో వుంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములో గాని, వరుసగావచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలో గాని చేరియుండవచ్చును. పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనం ముగియుటకు పూర్వమే ఆ నియమంలో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమం చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమం అట్లు మార్చిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారంగా, ప్రభావరహితమైయుండును; అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమం క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగం కల్గించదు.

---

*1.7.1981 ఎస్.ఒ.482(ఇ), తేదీ 15.6.1981, గెజెట్ ఆఫ్ ఇండియా, భాగము-II సెక్షన్ 3(ii)